408) సాళంగనాట

ప॥ దిక్కు నీవే జీవులకు దేవనరసింహామా। తెక్కులగద్దియమీది దేవనరసింహామా॥

చ॥ సురలెల్లా గొలువగ సూర్యచంద్రులకన్నులు। తిరమైనమహిమలదేవనరసింహామా।
నిరతి బ్రహ్లోదుడు నీయెదుట నిలిచితే। తెరదీసితి మాయకు దేవనరసింహామా॥

చ॥ భుజము లుప్పొంగగాను పూచినశంఖుజక్రాల। త్రిజగములు నేలేటిదేవనరసింహామా।
గజభజింపుచు వచ్చి కాచుక నుతించేటి। ద్విజమునిసంఘములదేవనరసింహామా॥

చ॥ ముప్పిరిదాసులకెల్లా ముందు ముందే యొసగేటి। తప్పరానివరములదేవనరసింహామా।
చిప్పిల నహోబలాన శ్రీవేంకటాద్రిమీద। తెప్పలదేలేటిదేవనరసింహామా॥